## 366వ అధ్యాయం

## ٣٦٦ - بَابُ النَّهْيِ عَنْ صَمْتِ يَوْمٍ إِلَى اللَّيْلِ

## రోజల్లా మౌనవ్రతం పాటించటం నిషిద్ధం

1802. హజ్రత్ అలీ (రజి) కథనం: "వయోజనులైన తర్వాత అనాథతనం ఉండదు. పగలు నుంచి రాత్రిదాకా మౌనవ్రతం పాటించే ఆచారానికి (షరీఅత్‌లో) ఎలాంటి విలువ లేదు" అనే విషయాలు నేను దైవప్రవక్త (సల్లం) నుంచి విని గుర్తుపెట్టుకున్నాను.

١٨٠٢ - عَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: حَفِظْتُ عَنْ رَسُولِ اللهِ ﷺ: «لا يُتْمَ بَعْدَ احْتِلامٍ، وَلا صُمَاتَ يَوْمٍ إِلَى اللَّيْلِ» رواه أبو داود بإسنادٍ حسن.

(అబూదావూద్ దీనిని ప్రామాణికమైన ఆధారాలతో వెలికితీశారు)

ఇమామ్ ఖత్తాబీ ఈ హదీసు గురించి వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు: అజ్ఞాన కాలం నాటి ఆరాధనల్లో మౌనవ్రతం కూడా ఉండేది. ఇస్లాం దీనిని నిషేధించి, "(మౌనంగా ఉండే బదులు) దేవుణ్ణి కీర్తించండి, మంచి మాటలు మాట్లాడండి" అని ఆదేశించింది.

قَالَ الخَطَّابِيُّ فِي تفسيرِ هذا الحديثِ: كَانَ مِنْ نُسُكِ الجَاهِلِيَّةِ الصُّمَاتُ، فَنُهُوا فِي الإِسْلَامِ عَنْ ذٰلِكَ، وَأُمِرُوا بِالذِّكْرِ وَالحَدِيثِ بِالخَيْرِ.

(సుననె అబూదావూద్‌లోని వసాయా ప్రకరణం)

1803. హజ్రత్ ఖైస్ బిన్ అబూ హాజిమ్ (రజి) కథనం: అబూ బక్ర్ (రజి) జైనబ్ అనబడే ఒకానొక అహ్మస్ తెగ స్త్రీ దగ్గరికి వెళ్ళారు. చూస్తే ఆమె ఎవరితోనూ మాట్లాడటం లేదు. అది

١٨٠٣ - وَعَنْ قَيْسِ بنِ أَبِي حَازِمٍ قَالَ: دَخَلَ أَبُو بكرٍ الصِّدِّيقُ رَضِيَ اللهُ عَنْهُ عَلَى امْرَأَةٍ مِنْ أَحْمَسَ يُقَالُ لَهَا: زَيْنَبُ، فَرَآهَا لا تَكَلَّمُ. فقالَ: مَا لَهَا لا تَكَلَّمُ؟

فقالوا: حَجَّت مُصْمِتَةً، فقالَ لَهَا: تَكَلَّمِي فَإِنَّ هذا لا يَحِلُّ، هذا مِنْ عَمَلِ الجَاهِلِيَّةِ! فتَكَلَّمَتْ. رواه البخاري.

గమనించి ఆయన "ఈవిడ మాట్లాడదు ఎందుకని?" అని జనాన్ని అడిగితే, "తను (ఎవరితోనూ) మాట్లాడనని మొక్కుకుంది" అని చెప్పారు జనం. అది విని ఆయన ఆ మహిళను ఉద్దేశించి "మాట్లాడు. మౌన వ్రతం ధర్మసమ్మతం కాదు. ఇది అజ్ఞాన కాలపు ఆచారం" అని చెప్పారు. అప్పట్నుంచి ఆమె (మౌనవ్రతాలు మాని) మాట్లాడటం మొదలెట్టింది. (బుఖారీ)

*(సహీహ్ బుఖారీలోని మనాఖిబుల్ అన్సార్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

1) అనాథలు బాల్యంలో మాత్రమే అనాథలుగా పరిగణించబడతారు. వయోజనులైన తర్వాత ఎవరినీ అనాథలుగా భావించటం జరగదు. ఇహ్తెలామ్ (నిద్రలో వీర్య స్ఖలనం జరగటం) వయోజన దశగా నిర్ణయించబడింది. అయితే దీనికి నిర్ణీత వయస్సు అనేది ఏదీ లేదు. వివిధ దేశాలకు చెందిన పిల్లలు విభిన్న వయసుల్లో ఇహ్తెలామ్ దశకు చేరుకుంటారు. అక్కడి వాతావరణ పరిస్థితులు దానికి కారణమవుతుంటాయి.

2) అజ్ఞానకాలంలో మౌనవ్రతాన్ని కూడా ఒక ఆరాధనగా, దైవసామీప్యానికి చేరుకునే ఒక మార్గంగా భావించేవారు. ఇటువంటి ఇబ్బందులతో కూడుకున్న ఆరాధనా పద్ధతులకు ఇస్లాంలో అనుమతి లేదు. అందుకని ఆరాధనా ఉద్దేశంతో మౌనంగా ఉండటాన్ని వారించటం జరిగింది. మౌనంగా ఉండటం కన్నా అల్లాహ్‌ను ధ్యానిస్తూ, ఆయన పవిత్రతను, గొప్పదనాన్ని కీర్తిస్తూ ఉండటం ఎంతో మేలని ఇస్లాం నొక్కివక్కాణిస్తోంది. అయితే అశ్లీలం మాట్లాడటం, అబద్ధాలు చెప్పటం, చాడీలు చెప్పుకోవటం కంటే మౌనంగా ఉండటమే శ్రేయస్కరమని మాత్రం చెబుతుంది.